# అనుభూతి

కిటికీలోనుంచి ఉత్తరం పడేసి, పోస్టుమెన్ వెళ్లిపోయాడు, కేశవరావు నిద్ర లేవంగానే, నేలమీద పడివున్న ఉత్తరాన్ని చూశాడు. అతనికి ఆశ్చర్యం కలగలేదు. యాంత్రికంగా దానిని తీసి, చింపి గబగబా చదివేశాడు. ఉద్రేకంతో ఉత్తరాన్ని చలిపేసి, కిటికీలోనుంచి బయట పారేశాడు. అలా ఎందుకు చేశాడో అతనికే సరిగా తెలియదు. భార్యమీద ఏదో అంతులేని ద్వేషం, ఒక విధమైన అసహ్యం అతనిని ఆవరించినాయి. వాటికి ప్రత్యేకమైన కారణమంటూ ఏమీ లేదు. ఆమె మనోభావాలు, అభిరుచులు అతనికి నచ్చవు. అసలామె ప్రవర్తనే అతనికి నచ్చలేదు. తన పూజ లేమిటో, ఉపవాసా లేమిటో తప్పితే ఆమె కింకో లోకం లేదు. తనతో, సరదాగా పార్కుకు రమ్మంటే రానంటుంది ఏమిటో! "దాని" కెంత తోస్తే అంతే!

ఇంట్లో కూర్చోటం యిష్టంలేక, కేశవరావు తాళం వేసి బయటకు వచ్చాడు. ఏదో పరధ్యానంగా నడుస్తున్నాడు. ఎక్కడికి వెళ్లాలనేది ముందుగా నిశ్చయం చేసుకోలేదు. సాయంత్రం పూట యింట్లో పూరికే కూర్చోలేదు కనుక బజారు వైపుకు బయలుదేరాడు. అంతే!........"పార్కుకు వెళ్దామా" అనుకున్నాడు. కాని అక్కడకు వెళ్తే మాత్రం ఏమి తోస్తుంది. ఏమిటో! ఈ మధ్య మనస్సుకు ఏమీ తోచటం లేదు. ఎక్కడకు వెళ్ళినా మనస్సులో ఏదో అవ్యక్తమైన బాధ పీడిస్తున్నది. అది ఫలానా అని తను పైకి చెప్పుకోలేడు......మనస్సులోనే బాధ పడుతున్నాడు. అలా బాధ పడుతున్నట్లు యింకొకరికి తెలుస్తుందేమో నని మరో బాధ! ఏమిటో! అన్నీ బాధలే! బాధ కలిగించని విషయ మంటూ ఏమీ కనపడటం లేదు.

కారు హారన్ వినిపించి కొద్దిగా వులిక్కిపడ్డాడు. అవును! తను యిప్పుడు రోడ్డుమీద నడుస్తున్నాడు. కేశవరావు మళ్ళీ ఈ లోకంలో పడ్డాడు. త్వరగా తప్పుకుని పేవ్‌మెంట్ ఎక్కాడు. మంత్ర ముగ్ధుడిలాగా నడక సాగించాడు. ఎక్కడకు పోతున్నాడో తెలియదు! ఎందుక పోతున్నాడో తెలియదు!! వెళ్ళదలచిన నిర్ణీతమైన స్థలమంటూ లేదు. కాళ్ళు ఎక్కడికి తీసుకు వెళ్తే అక్కడకు వెళ్ళటమే!.... కేశవరావుకు ఈ విషయం నచ్చలేదు. పిచ్చివాడిలాగా తిరిగితే, చూసినవాళ్ళు తమలో నవ్వుకుంటారు. ఉహూ! అలా జరుగటానికి వీలులేదు. తను లోకుల దృష్టిలో పిచ్చివాడు కాకూడదు. అందుకనే నడుస్తున్నవాడు కాస్తా ఆగిపోయాడు.

దగ్గరలో హోటలు కనిపించింది. కాఫీ త్రాగితే బాగుండు ననిపించింది. కాస్త అప్పుడున్నా మనస్సుకు హాయిగా కలుగుతుందేమో! నిశ్చయ మంటూ లేని తన ఉన్మాదంలోనుంచి బయట పడవచ్చును. గబగబా హోటలులోకి వెళాడు. కాని, మళ్ళీ ఏదో ఆలోచనలో మునిగిపోయాడు. సర్వరు వచ్చి "ఏమి కావాల"ని అడిగేసరికి, కొద్దిగా కంగారులో పడి "టిఫిన్ ఏముంది? అన్నాడు. నిజానికి అతనికి ఆకలిగా లేదు. సర్వర్ పెద్ద జాబితా అప్పజెప్పాడు. కేశవరావు కాసేపు ఏమి చెప్పాలో తెలియక, చివరికి విసుగురలతో "ఉప్మా" తెమ్మన్నాడు. అతను అటు వెళ్ళగానే, "ఎందుకు చెప్పానా!" అనిపించింది. ఆక లేమీ లేదు. మధ్యాహ్నం తిన్నది యింకా గొంతులోవుంది. అలాంటప్పుడు యింకా టిఫిన్ ఏమిటి!....ఏమిటో! మళ్ళీ ఒక తెలివి తక్కువ పని! వద్దనుకున్నా, ఈ అయోమయ పరిస్థితి కొనసాగుతూనే వున్నది. మనస్సును ఎంత ఉత్సాహంగా వుంచుకుందామన్నా సాధ్యపడటం లేదు. ఒక విధమైన పరధ్యానం, అనిశ్చలత అతనిని ఆవరించినాయి.

కాఫీ త్రాగి, హోటలునుంచి బయటపడ్డాడు. ఇక ఎక్కువసేపు అటూ యిటూ తిరగటం యిష్టం లేకపోయింది. సరాసరి పార్కుకు వెళ్ళాడు. ఒకమూల చెట్టు చాటున ఏకాంతంగా కూర్చున్నాడు. అలా

శ్రీ

## బి. విద్యాసాగర్

ఎందుకు చేశాడో తనకే తెలియదు. ఏమిటో! తన మీద తనకే అసహ్యం వేస్తున్నది. తను చేసే పనులకు అర్థం కనపడటం లేదు. ఏ పని చేసినా మనస్ఫూర్తిగా చేయటం లేదు. శరీర మొకచోట, మనస్సొకచోట! అలా అని భార్యను గురించే ఎప్పుడూ ఆలోచిస్తున్నాడా అంటే, అదీ కనపడదు. ప్రతి చిన్న విషయం, మనస్సును చికాకు పరుస్తున్నది. ప్రతిదీ ఒక సమస్యగానే కనిపిస్తున్నది. అసలీ సమస్యలు లేందే బ్రతుకే లేదేమో!.....ఏమిటో! మనస్సేమీ బాగా వుండటం లేదు. హాయిగా వుందామన్నా, వేళ కాకుండా వుంది. దీని కంతకూ, తన భార్యే కారణమని చెప్పలేడు. తను కూడా కొంతవరకు కారకుడు. అయినా భార్యను పుట్టింటికి పంపించినంతలో, తను యింతగా మారిపోవాలా!....ఉహూ! కారణం అది కాదు. భార్యను మళ్ళీ, తిరిగి రావద్దని శాసించాడు. అవును! శాసించాడు!! ఇదే తను మారిపోవడానికి కారణం. అయినా అప్పుడు తను మనస్ఫూర్తిగానే ఆ నిర్ణయం తీసుకున్నాడే! ఇప్పుడు దానిని గురించి బాధపడటం దేనికి? ఆనాడు తను చేసిన పనిలో తప్పేమీ కనపడటం లేదే! తను ఎంతో ఆలోచించి ఆ పని చేశాడే!.....ఏమి! ఆలోచన!! నిముషానికో రకంగా మస్తూవుంటుంది. ఆ

స్సు- ...
ఉద్రేకాలక...
తనేమి ఉ...
అవలోకించా...
ప్రయత్నం ... లేక... ది.
నశిల మొండి ... ంది... "దాని" కంత
పట్టుదల ఎందుకో?

తను చెప్పినట్లు నడుచుకోకూడదూ! తనతో సరదాగా పార్కుకు రమ్మంటే "బాగుండ" దంటుంది! సినిమాకు రమ్మంటే రానంటుంది!...అసలు దానికి సినిమా లేమిటి! పట్టి మొండి పేరం! ఎన్నడయినా సినిమా చూస్తేగా! అప్పటికీ తన బలవంతంమీద ఒకటి రెండు సినిమాలు చూసింది. అయినా "దాని" కేవీ నచ్చినట్లు లేదు. ఎలా నచ్చుతాయి! పల్లెటూరు వాతావరణంలో పెరిగింది. ఆ ·బూజుపట్టిన భావాలే ఆమె నింకా పీడిస్తున్నాయి. ఆమె నెలా బాగు చేయాలో తెలియకుండా వుంది. అయినా వాళ్ళు బాగు చేయట మేమిటి? పరిస్థితుల ననుగుణంగా తనూ మారాలి కానీ!.....ఏమిటో! దాని దంతా వొక లోకం! ఆ లోకంలో దానికి తప్ప ఇంకెవరికీ తావులేదు. అసలు యింట్లో వున్నప్పుడు ఆ వంట యిల్లూ, గదీ దాటి యివతలికి రాదు కదా! ఏమి! ఎప్పుడూ ఆ పొగలో అలమటించకపోతే, సరదాగా తనతో బయటకు రాకూడదూ!... ...దే మంటే "మీకు తెలియదు వూరుకోండి" అంటుంది. ఇంక తనేమి చేయాలి! ఎన్నాళ్ళని సహించి వూరుకుంటాడు? కేకలేస్తే కంట తడి పెడుతుంది. ... ఏమిటో! దాని దంతా ఒక తరహా! తన కెంత తోస్తే అంత తప్ప, యింకొకరు చెప్పేది వినిపించుకోదు. శ్రావణమాసం నోములు, ఉపవాసాలూ, పూజలూ... వొక టేమిటి! అన్నీ చేస్తుంది. ఇవన్నీ ఎవరి మెప్పు కోసం చేస్తుందో తెలియదు. వద్దంటే వూరుకోదు. ఒక పక్క విపరీతంగా చలివేస్తుంటే చన్నీళ్ళ స్నానం చేసి, పూజ చేస్తుంది. ఇవన్నీ తన కిష్టం లేదంటే వూరుకోదు. "మీకు పుణ్యం, పురుషార్థం అక్కర లేదా" అంటుంది పైగా!......యింక తనేమి చేస్తాడు? ఒకటి రెండుసార్లు ఈ ధోరణి మాను కోమని చెప్పాడు. ఉహూ! వినలేదు. గట్టిగా బెదరించాడు. లాభం లేకపోయింది. తన అలవాట్లు కొంతవరకూ మానుకోవటానికి యిష్టపడింది కాని, తనతో సరదాగా పార్కుకు రావటానికి ఒప్పుకోలేదు. ఇంక అలాంటి మనిషితో ఎలా వేగటం? తనకు వళ్ళు మండి నాలుగు మాటలూ అనేశాడు. ఇంటినుండి వెళ్ళగొట్టా లనుకున్నాడు. అందుకనే, వెళ్ళనని మొత్తుకుంటున్నా వినకుండా ఆ రాత్రే రైలు ఎక్కించి పుట్టింటికి పంపించేశాడు. ఇప్పుడు ఆ విషయం గురించి దిగులు పడటం దేనికి? తనేమీ తొందరపడలేదు. తన మనస్సుకు మంచిదని తోచింది. పంపించేశాడు! ఇక ఆ విషయం గురించి ఆలోచించటం అనవసరం.

కేశవరావు పార్కు బెంచీమీద నుంచి లేచి, హుషారుగా రెండు అడుగులు ముందుకు వేశాడు. అక

... ఉనికి ... ప్రేమ ... చున్నారు. అందుకే ఈ అర్థంలేని ఏకాంతం. కాస్తా మారకుండా వడుస్తుంటే, మనస్సు మరుగు పడు తుందేమో!......ఊహూ! లాభం లేకపోయింది. మళ్ళీ ఆ స్మృతి చిత్రాలే మెదులుతున్నాయి. ... పూలత సమయంలో, మళ్ళీ మళ్ళీ ... ''నువ్వు క్షేమంగా'' ... ఉన్నాడు. ఆ! నిజంగా మనిషిలో అంత మార్పు వస్తుందా! వస్తుంది! తన మనస్సు భ్రమిస్తున్నది. అంతే!... మనిషిలో మార్పు తీసుకు రావటం ఎవరికీ శక్యంకాదు. ఈ విషాదంవల్ల ఆమె కొంతవరకూ మారవచ్చును. అయినా ఆమె ఈ బ్రతుకు యుగానికి అతీతురాలు. ఆమె సంస్కారాలు తేలికగా తొలగిపోవు. అవును! తొలగిపోవు! అలాంటి స్త్రీతో తను కాపురం చేయ లేడు. మనస్సు తన బాధలు చెప్పుకోలేదు. అందుకే ఆమెను మరచిపోవటం తను చెయ్యగలగాలి.

ఇంతలోనే ''ఏమిరోయ్! ఇక్కడ కూర్చున్నా వేమిటి?'' అని ఓ పిలుపు వినిపించింది. తన వాళ్ళు ఎవరో తెలిసి కూడా రాజారావు వాళ్ళ దగ్గ రకు వచ్చేశాడు.

''ఏమిటిరా! ఒక్కడివే కూర్చున్నావు'' అన్నాడు. తోచకపోతే ఇక్కడ కూర్చున్నాను'' సమాధానం అతనికే తృప్తికరంగా లేదు.

''ఓరి! నీ ఇల్లు బంగారంగానూ, తోచకపోతే ఇక్కడ కూర్చోటం ఏమిటిరా!'' నవ్వుతూ అన్నాడు.

''ఆహా! ఏమీ లేదు'' గొణ్ణిగా అనబడ్డాడు.

''ఏమీ లేదంటూ వేమిటి!.....ఇక్కడ ఒంటరిగా కూర్చున్నా వెందుకు? మే మంతా వున్నాంగా!''

''మీరూ పిల్చుకు వచ్చారో, లేదో అనుకున్నాను''

''అలా అనుకున్నావేమి, పిల్చు, అంతా ఒకసారి కూర్చోవాలి కదా!'' మాటగా అడిగాడు రాజారావు.

''అవుననుకో'' గొణ్ణిగా పలికాడు కేశవరావు ''ఆహా! కాసేపు ఇక్కడ కూర్చుని వద్దామను కున్నాను''

''ఏమిటిరా! నీ ధోరణి అర్థం కాకుండా వుంది''

''అవును! నా ధోరణి ఎవరికీ అర్థం కాదు'' ... గా అన్నాడు కేశవరావు.

''ఏమిటి ... ...''

''ఆహా! ఏమీ లేదు'' అంటూ అతను ... ... చెప్పుకున్నాడు.

''సరే కానీ, అలా సినిమాకు వెళ్దాము రా'' ... అన్నాడు.

''ఇప్పుడేమీ వద్దురా!''

''ఏమి అలా అన్నావు. ... వస్తుందిరా''

''అయితే చెప్పలేదా!''

''ఏం వచ్చింది? ఇంట్లో చెప్పరాదా? ... ... ...''

''అలాంటి ... ...లేదు.''

''అంతే!'' ... అడిగాడు.

''ఏమిలేదు! దాని కొత్తదనంగా వుండేంటికి ఎందుకోనూ'' విరక్తిగా అనేశాడు.

''ఎప్పుడూ చెప్పవు కాదేమో!''

''చెప్పటం ఇష్టంలేక......''

''ఏమి వచ్చింది అంత రహస్యానికి?''

''అసలు నీ కెందుకు?''

''అయితే ఉన్నావా! చెప్పకూడదూ!.....నీ కేం ఉనా అభ్యంతరం వుంటే చెప్పకోకు.''

''అభ్యంతరం అంటూ ఏమీ లేదు కానీ...'' ... ఒక ... ''... ఒకసారి ... ... నాకు ... పుట్టి పంపించేశాను.''

''ఎంత పని చేశావురా!......నాతో చెప్పలేదేం!''

''చెప్పి నలుగురిలో నవ్వులపాలు కావటం ఇష్టం లేకపోయింది''

''కానీ వుంది. నీ ప్రవర్తన అర్థం కాకుండా వుందిరా! నీ కింత తొందర ఎందుకోరా!......ఏమాత్రం వెనుకా ఆలోచించ వక్కరలేదా!'' మందలింపుగా అన్నాడు రాజారావు.

''బాగా ఆలోచించే ఆ పని చేశాను''

''ఏమిటో నువ్వు ఆలోచించింది. ఎవరు పుట్టింటిన ఉన్నారా నీ కిది!''

''ఎవరూ పుట్టించలేదు. నా కళ్ళా తోచింది. పంపించేశాను.''

''సంతోషించాను కానీ, వెంటనే వెళ్ళి నీ భార్యను తీసుకురా!'' పెద్దవాళ్ళ ధోరణిలో చెప్పాడు.

''అది ఇప్పట్లో ఏమీ వీలుకాదు''

''ఏమి? ఎందుకని?''

''దాని ప్రవర్తనలో మార్పు రావాలి! నా కను గుణంగా నడుచుకోవాలి! అప్పుడే తీసుకువస్తాను'' ఆవేశంతో అన్నాడు కేశవరావు.

''అంతే, అంతవరకూ, ... ...?''

''ఏమో! తీసుకురాను''

''ఏమిటిరా! నీ ధంతా మరీ వింతగా వుందే! చాలు కానీ, వెళ్ళి నీ భార్యను తీసుకురా!''

''మళ్ళీ అదేమాట! నా కిష్టం లేదంటుంటే...''

ఈ విషయంమీద కాసేపు చర్చ జరిగింది. రాజా రావు అతని మనస్సును మార్చలేక పోయాడు.

చీకటి పడింది. దీపాలు వెలుగా మాక్కు లేదు ... చూస్తున్నాయి. ... ... సంగీతం వినిపిస్తుంది. ... తన మనసు ఆగ్రహించింది. రాజారావు ఇంటికి పోవాలనే ఉద్దేశ్యంతో లేచి ... లేవాడు.

''వెళ్దాం! నేను ఆఫీసులో కనపడతాను కదూ!'' అంటూ రాజారావు వెళ్ళబోయాడు.

''వెళ్దాం కానీ, వుండవోయ్'' అంటూ ... వెళ్ళకు పోయారు.

''ఆలస్యమయింది. వెళ్దాంరా!''

''వెళ్ళవచ్చులే!......నా కేమి తోచకుండా వుందిరా!'' అని అన్నాడు కేశవరావు.

''ఇంకేమి!......మీ అత్తగారి వూరు వెళ్ళిరా!'' నవ్వుతూ అన్నాడు.

''చాలులేరా! వేళాకోళం'' చిరు కోపం ప్రదర్శిస్తూ అతను కూడా లేచాడు. ఇద్దరూ బయటకు వచ్చారు. రాజారావు తన దోవన ఇంటికి వెళ్ళిపోయాడు.

... ... ... ... ... వచ్చాడు.

ఇంటికి వెళ్ళి తలుపు తెరిచాడు. నిర్మానుష్యంగా వుండటంతో భయంకరంగా వుంది. ... ... ... ... ... ... ...

... ... ... ... ... ... ... ... ... ... ... ... తెలియదు. ... ... ... ... ... ... ...

... ... ... ... ... ... ... ... ... అన్న ... ... ''...'' ... ... ... ఉన్నారు ... ... ... ... ...

''ఏమి ... ...'' ... అతను వెళ్ళిపోయాడు. తన ... నవ్వు వచ్చింది. ... ... ... ఎందుకు పిలి చాను! అవును! జ్ఞాపకం వచ్చింది. ... ... వల్లగా వుంటున్నది. ... ... ... ... కున్నాడు. ... ... ... ... చెప్పుకున్నాడు.

భోజనం చేస్తే ... ... ... అవును! భోజనం త్వరగా చేసి ... ... ... ... ... ... ... ... ... ... ... ... ఉన్నారు ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ఉండదా మరి!......కమల ... ... ... ... తన వంతం ... ... ...

★

... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... తెలియదు.

ఏదో అంతులేని ఆవేదన!

అంతరించని మనోవేదన!!

ఏటేటనే అతను బాధ ... ... ... అతనికి తనమీద తనకే అసహ్యం వేస్తున్నది. అయినా తన పంతం ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... ... తన మనస్సులోని బాధ ఏమిటో, ఒకరికి చెప్పుకోలేదు. తనలోనే కృంగి కృశించిపోతున్నాడు.

హోటలు భోజనం అలవాటు లేకపోవడంవలన అతని ఆరోగ్యం దెబ్బ తిన్నది. అయినా అతను లక్ష్య పెట్టలేదు.

రోజులు గడుస్తున్నకొద్దీ అతను కృశించి పోతున్నాడు. అకస్మాత్తుగా పరిస్థితి విషమించింది. వ్యాధి ఎక్కువైంది. రక్తం కలుషితమైన దన్నారు. హాస్పిటల్ చేర్చారు. కేశవరావు తన స్థితిని చూసి అసహ్యించుకుంటున్నాడు. ఎవరిమీదో చెప్పలేని ద్వేషం అతనిలో అంకురించింది. తన వ్యాధికి సుశీల కారకురాలని నిందించాడు. కానీ మరుక్షణంలోనే ఆ భావం తొలగిపోయి, తన ప్రస్తుత స్థితికి తనే కారకు డనుకుంటాడు—అలా అనుకున్నప్పుడు మన స్సుకు బాధ కలుగుతున్నది—తన అసహాయ స్థితికి తను సిగ్గుపడాలో, ఏమి చేయాలో తెలియకుండా వుంది. ఇప్పుడు సుశీలను క్షమించమని కోరటం తన అభిమానానికి తీరని కళంకం. ఉహు! అలా జరుగటానికి వీలులేదు! తనకూ మానాభిమానాలు వున్నాయి. వాటిని చంపుకోలేడు. ఏమి! సుశీలకు అంత పట్టుదల ఎందుకు! తను చెప్పినట్లు వినకూడదూ! .....అవును! వినాలి! అంతవరకూ ఆమెకు తన యింట్లో స్థానం లేదు. తన యీ నిర్ణయానికి తిరుగులేదు. అంతే!

నీరసంగా తనలో నవ్వుకున్నాడు కేశవరావు. ఆ నవ్వుకు అర్థంలేదు. అప్రయత్నంగా నవ్వేశాడు—కాదు. నవ్వాలో, ఏడవాలో తెలియని స్థితిలో నవ్వాడు.

రాజారావు రోజూ హాస్పిటల్‌కి వచ్చి చూసి వెళ్తున్నాడు. అతనికంటే, కేశవరావుకు ఆప్తులు ఎవరూ ఆ వూళ్ళో లేరు. స్నేహితులు చాలామంది వున్నారన్నమాటే కానీ, అందరూ ఒకసారి వచ్చి సానుభూతి చూపి వెళ్ళిపోయారు. అంతే! మళ్ళీ వాళ్ళు రాలేదు. రాలే దేమిటని తను అనుకోనూ లేదు.

ఆవేళ హాస్పిటల్ జనంతో సందడిగా వుంది. రోగులను చూసివెళ్ళటానికి వాళ్ళ బంధువులు వచ్చి వెళ్తున్నారు. ప్రతి మంచంమీద రోగి ప్రక్కన ఎవరో ఒకరు కూర్చుని పరామర్శిస్తున్నారు. కేశవరావు ఆ దృశ్యం చూడలేక, నీరసంగా తలకాయ మరోవైపునకు త్రిప్పి పడుకున్నాడు. కానీ మళ్ళీ అదే దృశ్యం కంటికి కనపడింది. దాదాపు అన్ని మంచాలమీద, ఎవరో ఒకరు కనపడుతున్నారు.....అదిగో! ఆ మంచంమీద ముసలాయన కొడుకుకు ధైర్యం చెపుతున్నట్లున్నాడు. ఆ పక్కనెవరు? అతని భార్య కాబోలు! ముఖంలో ఎంత విచారం కనిపిస్తున్నది! నిరాశగా, దీనంగా భర్త వంక చూస్తున్నది. అతను మళ్ళీ బ్రతుకుతాడని ఆశ నశించిపోతున్నది. అందువలనే ఆమె దుఃఖంతో కృంగిపోతున్నది. ఆ ముసలావిడెవరు? రోగి తల్లి అయివుంటుంది. అంతే! సందేహం లేదు. అతనికోసం యింతమందీ వచ్చారు. మమకారం అంటే అలా వుంటుంది. ఎంత సమాదాన పరుచుకుందామన్నా మనస్సు వూరుకోదు. రోగిని అలా విడిచి యింట్లో ఎవరూ వుండలేరు. జీవన్మరణముల మధ్య రోగికి ఉపశమనం కలిగించటానికి అంతా వచ్చారు. అతను మళ్ళీ జీవించి, మామూలు మనిషి అయితే, వాళ్ళ జీవితాలు ఆనందదాయకం అవుతాం: కాకపోతే, వారి పరిస్థితి ఏమవుతుందో వూహించటానికి, మనస్సుకు బాధకలిగి కేశవరావు వూరుకున్నాడు. అప్రయత్నంగా కళ్ళు అశ్రుపూరితో లయినాయి. ఎంతటి హృదయ విదారకమైన దృశ్యం!

కేశవరావు మంచంమీద మరోవైపునకు దొర్లాడు. రోగుల మంచాలవద్ద పరామర్శ చేయటానికి వచ్చిన వారిలో, చాలామంది వెళ్ళిపోయారు. ఇంకా కొద్దిమంది మాత్రం వున్నారు. "దూరంగా, ఆ చివరి మంచంమీద"......అని నోటిదాకా వచ్చి మాట్లాడకుండా వూరుకున్నాడు. ఏదేక దీక్షతో అటువైపు చూస్తున్నాడు. వాళ్ళు ఈ విషయం గమనించినట్లు లేదు.....ఎవరో యువకుడు! చేతిలో చంటివాడిని ఎత్తుకుని, మంచం దగ్గర ఒక యువతి కనిపించింది. దగ్గరకు రమ్మన్నట్లు ఆ యువకుడు సౌజ్ఞ చేశాడు. ఆమె దగ్గరకు వెళ్ళింది. పిల్లవాడి బుగ్గలు గిల్లుతూ, మధ్య మధ్య సన్నగా నవ్వుతున్నాడు.....ఎంత మధురమైన అనుభూతి! కేశవరావు మనస్సులో ఏకీ ఈర్ష్య పడ్డాడు. ఇంకా ఆమె అక్కడే వుంది. భార్యతో వుషారుగా ఏదో చెపుతున్నాడు. సరిగ్గా వినపడటం లేదు. "రోగం యింకో రెండు రోజులలో నయమవుతుంది" అని చెపుతున్నట్లున్నాడు. అంతే! అంతకంటే, ఏమీ వుండదు......ఇందాకటి దృశ్యానికి, యీ దృశ్యానికీ ఎంతటి వైరుధ్యం! అసలు పోలికే లేదు. ఆ యువకుడు చావు బ్రతుకుల మధ్య బాధ పడుతుంటే, ఈ యువకుడు కులాసాగా కబుర్లు చెపుతున్నాడు. ఎంత విచిత్రమైనదీ లోకం. కొందరికి కష్టాలు, మరి కొందరికి సుఖాలు! అయినా సంపూర్ణ సౌఖ్యం అందరికీ వుండదు. వేదాంతిలాగ కేశవరావు తనలో నవ్వుకున్నాడు.

ఇంకా అటువైపే చూస్తున్నాడు. "ఆమె" యింకా అక్కడే వుంది. "అతనికి" మరింత సమీపంగా వుంది. అతను ఆమె గడ్డం చేత పుచ్చుకుని ఏదో సన్నగా చెపుతున్నాడు.

ఆ దృశ్యం చూడలేకపోయాడు. సభ్యత అడ్డు వచ్చింది! ఆ దంపతులు యివేమీ గమనించినట్లు లేదు. కేశవరావు మరోవైపునకు తిరిగి పండుకున్నాడు. మనస్సులో అలజడి ప్రారంభమయింది. ఆ యువకుడికి కలిగినటువంటి అనుభూతి తనకు కూడా కలుగకూడదూ?......తనకు మాత్రం బంధువులు లేరా! తనకోసం ఆదుర్దా పడేవాళ్ళు లేరా!..... ఎందుకు లేరూ! తన తల్లి దండ్రీ జీవించేవున్నారు. వాళ్ళకు తన పరిస్థితి తెలియజేస్తే పరుగెత్తుకు వస్తారు. ముఖ్యంగా తన భార్యకు తెలిస్తే ఆమె ఎంత హడిలిపోతుందో! ఒక్క క్షణం కూడా యింటిదగ్గర వుండలేక, రెక్కలు గట్టుకుని యిక్కడకు వచ్చి వాలుతుంది. అవును తప్పకుండా వస్తుంది. కానీ తెలియచేయటం ఎలా! తన అభిమానం ఎలా చంపుకోవటం!......నిజమే! కానీ యింకా అభిమాన మేమిటి! తనకు జబ్బు చేసిన తరువాత కూడా యింకా పాత సంగతులు పట్టుకు కూర్చుంటే ఎలా! అవును! వాటిని తను మరచిపోయి తన తండ్రికీ

వచ్చి

నిర్ణయానికి వచ్చేశాడు.

ఎందుకో మళ్ళీ వెనక్కు తిరిగి తొంగిచూశాడు. ఆ యువతి వెళ్ళిపోతున్నది. ఆ యువకుడు, పాపనుద్దేశించి, "టా, టా!" అంటున్నాడు. "ఆమె" చిరునవ్వుతో వెళ్ళిపోయింది. కేశవరావు తన భార్య సుశీల సమక్షంలోనే వున్నట్లు వూహించుకున్నాడు. ఎంతటి మధురానుభూతి! సుశీల తన కోమల హస్తంతో మృదువుగా తనను స్పృశిస్తున్నట్లు వూహించుకుని వుక్కిరి బిక్కిరి అయాడు.

ఇంతలో రాజారావు అక్కడకు వచ్చాడు. వస్తూనే "ఎలా వుందని" అడిగాడు.

"ఫరవాలేదు! కొంత నయం!" అన్నాడు నీరసంగా

"అయినా మీ వాళ్ళకు తెలియచేయడం మంచిదనుకుంటాను"

"సరిగ్గా, ఆ విషయమే, నీకు చెపుదామనుకుంటున్నాను—అడ్రసు యిస్తాను. కాస్త టెలిగ్రాం యిచ్చిరా! నీకు పుణ్యం వుంటుంది

"ఏమి యింతలోనే మారిపోయావు!

"మార కేముందోయ్"అంటూ చిరునవ్వు నవ్వాడు. రాజారావు అడ్రసు తీసుకుని పోష్టాఫీసుకు బయలుదేరాడు.

కేశవరావు అతను పోవడం చూసి, తృప్తిగా ఒక నిట్టూర్పు విడిచి కళ్ళు మూసుకు పడుకున్నాడు. కాసేపటికి జ్వరం ఎంత వుందో చూడటానికి న అక్కడకు వచ్చింది. అప్రయత్నంగా అతని చే ఆమెను స్పృశించినాయి. వళ్ళు పులకరించింది! ఇం లోనే మెలకువ వచ్చి మళ్ళీ ఈ లోకంలో పడ్డాడు. కళ్ళు తెరచి చూశాడు. తన ఎదుట వున్నది భార. కాదు! తెల్లని దుస్తులతో నర్సు కనిపించింది క్షమించమన్నట్లు దీనంగా ఆమె వంక చూశాడు.

